# ఆదిలక్ష్మి

మేనల్లుడు శంకరం తనను చూడగానే కొండెక్కి ఎంతో ఇదిగా ఆదరిస్తాడని, ఇంకా ఏమి లేమిలో ఆలోచించుకుంటూ గుమ్మం మెట్లెక్కుతున్న సీతారామయ్యను వరండాలో పేపరు చదువుకుంటున్న శంకర్రావు కటువుగా ప్రశ్నించాడు.

"ఏం! ఇంకా ఏముందని వచ్చావు?"

ఈ ప్రశ్నతో సీతారామయ్య గతుక్కుమన్నాడు. వెనకనుంచి ఎవ్వరో తన వీపుమీద దభీమని చరచి మెడపట్టుకుని వెనక్కు లాగినట్లయింది. మెట్లెక్కుతున్న ముందడుగు దానికదే ఆగిపోయింది. 'నిజంగా తన మేనల్లుడు శంకరమేనా ఈ ప్రశ్న వేసింది? ఒకవేళ తన కన్నకుమారాలు ద్రోహం చేస్తున్నాయా?' అతనిలో ఎడతెరిపి లేని ఆలోచనలు ఎన్నో అనుభూతులు మెలిగా స్మృతి వీధిలో మెరసి మాయమయ్యాయి. పూర్తిగా ఆవేశపూరితుడయ్యాడు. ఏదో అనాలనుకున్నాడు. అయినా అరవై ఏళ్ళ జీవితానుభవం కలవాడవ్వడంవల్ల వచ్చిన ఆగ్రహాన్ని ఇట్టే చంపుకుని మెల్లిగా జవాబిచ్చాడు.

"అబ్బే ఏం లేదురా! అందరితోపాటు అలవాటు ప్రకారం ఈ సంవత్సరంకూడా నీకు సంక్రాంతికి బట్టలు కుట్టించా. ఎవరితోనైనా పంపిస్తే అసలే కోపంగా వున్న నీవు తీసుకుంటావో లేదో అని పరిస్థితులు ఎలా వున్నా తెగించి స్వయంగా నేనే తీసుకువచ్చాను. ఇదుగో" కాగితం చుట్టిన బట్టలకట్టను అందించాడు.

ఆ అందిస్తున్న బట్టల్ని అందుకోడానికి ఏ విధమైన ప్రయత్నమూ చెయ్యకుండా మౌనంగా సీతారామయ్యను అదో విధంగా చూస్తూ శంకరం గదిలోకి వెళ్ళిపోయాడు.

వెంటనే లోపలనుంచి ఆదిలక్ష్మి గట్టిగా కేకలు వేస్తుంది. "పొమ్మనలేక పోయావా? బట్టలు తెచ్చాడా! ఏ ముఖం పెట్టుకుని వచ్చాడు? సిగ్గులేని ముఖానికి నవ్వే శృంగారమని...... తెచ్చిన వాటిని అందుకుని ముఖాన్ని వేసి కొట్టలేకపోయావా? పాపం! ఎంత ప్రేమ! ఏం అభిమానం? ఇదంతా లోకాన్ని మెప్పించి మోసం చెయ్యడానికి. ఇంత ప్రేమాభిమానా లున్నవాడు ఆడపిల్ల ఆస్తి అపహరించి అంత అఘాయిత్యానికి ఎలా వడిగట్టుకున్నాడో? ఆ న్యాయమేదో కోర్టే తీరుస్తుంది. మనం కోర్టులో దావా వేస్తామని తెలియగానే ఏదో మంచి చేసుకుని మసిపూసి మారేడుకాయ చేద్దా మనుకుంటున్నాడు. ఆ పప్పులు వుడకవని చెప్పు. ఒక్క శంకరమే అనుకుంటున్నాడేమో! ఆదిలక్ష్మికూడా వుందని తెలుసుకోమను. తలుపులు వేశావా? లోపటికి రాగలడు. శరీరంలో చీమూ నెత్తురూ వుంటేగా సిగ్గు చెయ్యడానికి..."

ఇంకా ఏమిటేమిటో అలా గట్టిగా అరుస్తూనే వుంది. పైన నిలబడిన సీతారామయ్యకు స్పష్టంగా వినబడుతున్నాయి. ఇక అక్కడ నిలబడలేకపోయాడు. ఇంటి స్వంతదారుడు లేనప్పుడు పైవాడెవ్వడో తాళం వేసి ఆ ఇంటిలో జొరబడి స్వంతదారుడు రాగానే కొట్టుపైకి నెట్టివేసినట్లనిపించింది. వెంటనే వెనక్కి గిరుక్కున తిరిగాడు. ఎందుకో చేతిలో వున్న బట్టల పొట్లాం బరువుగా కనిపించింది. జోరుగా వరండాలోకి విసిరాడు. తిరిగి మాటకుండా చరచరా నడిచి వెళ్ళిపోయాడు.

వరండాలో 'వబ్' మని పడిన పొట్లాం శబ్దానికి శంకర్రావు ఆదిలక్ష్మిలు ఏమయిందోనని గబగబా గదిలోనుంచి బయటకు వచ్చారు. ఎదురుగా చుట్టిన కాగితం విడి ఇటూ అటూ చెదరిన లేత ఆకుపచ్చచారల రెండు సిల్కు కమీజులు రెండు గ్లాస్కో పంచలు కుర్రాళ్ళకు తలో రెండేసి సిల్కు కమీజులు ఆదిలక్ష్మికి మంచి నాణ్యమైన రెండు చీరలు మొత్తం కుటుంబానికి సరిపడ్డ బట్టలు కనిపించాయి. నిజంగా శంకర్రావుకు ఆకుపచ్చచారల బట్టలంటే ఎంతో ఇష్టం. ఓ సంవత్సరం అంటే శంకరం పదేళ్ళవాడిగా వున్నప్పుడు ఆ రంగు కమీజులు లేవని అల్లరిపెడితే అప్పటికప్పుడు బంట్రోతుని ఊరంతా తిప్పి పండుగని దుకాణం మూసి ఎక్కడో పేకాట ఆడుకుంటున్న సాహుకారుని పట్టుకుని బట్ట తీసి అరడజను కమీజులు కుట్టించి ఇచ్చాడు సీతారామయ్య.

క్రిందపడిన కమీజులు చూడగానే శంకర్రావు హృదయంలో ఏదో తెలియని తీవ్రాందోళన ప్రారంభమయింది. చెదరిన బట్టలను ఒక దగ్గరకు చేర్చి టేబిలుమీద పెట్టాడు. తనలో అనుకున్నాడు 'మామ! అన్యాయం చేస్తున్నానా? పాపం! వచ్చిన వాడిని మెడపట్టుకు గెంటినట్లు......ఎంత బాధపడుతున్నాడో?' ఆలోచిస్తూనే బట్టలను తిరిగి పొందికగా కాగితంలో చుట్టాడు.

"ఎంతో ప్రేమతో మామ ఇచ్చాడుకదా అని జాగ్రత్తగా కాగితం చుట్టావు? నేను అనుకుంటూనే వున్నా ముసలినక్క ఏదో తంత్రం చేస్తాడని. అనుకున్నట్టు అప్పుడే సోపానం వేశాడు. ఏం బాబూ! పాపం ముఖం అప్పుడే అలా చిన్నబోయిందే! చూశావా లిప్తలో నీ మనస్సు ఎలా మారిపోయిందో. అప్పుడే ఏమిటేమిటో ఆలోచిస్తున్నావు. గతాన్ని ఇట్టే మరిచావు. నాతో ఏమిటన్నావో జ్ఞాపకం తెచ్చుకో.

శ్రీ శ. పైడారావు


వైబ్రో
గర్భాశయ రోగనివారిణి

సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సంతానమును కలుగచేయుటలో మా వైబ్రో మిక్కిలి ఘనతవహించినది. అన్ని షాపులలో దొరకును.

రు 2-8-0

కృష్ణా లేబరేటరీ
★ బెజవాడ ★

ఎందుకో మొదటినుండీ నీవంటే నాకు నమ్మకం లేదు. సీతారామయ్య ఒక్క నీ తల్లి తోబుట్టువే కాదు. నా తండ్రి తోబుట్టువనికూడా తెల్సుకో. న్యాయంగా ఆలోచిస్తే అతను నీకంటే నాకే ఎక్కువ ఆంతరింగికుడు. ఇకనైనా జాగ్రత్తపడు. తల్లిలేని నీ బిడ్డల ముఖమైనా చూడు. వాళ్ళ భవిష్యత్తుకై ఆలోచించు" ఏదో పెద్దతప్పు చేసినట్టు బాధపడుతున్న శంకర్రావుని ఆదిలక్ష్మి హెచ్చరిక చేసింది.

సీతారామయ్య తిన్నగా ఇంటికి వచ్చాడు. అందరూ అప్పుడే సందడిగా కొత్తబట్టలు కట్టుకుని ఎంతో హడావుడిగా వున్నారు. హాల్లో ఓ ప్రక్క పేకాట జోరుగా సాగిపోతుంది. మెల్లిగా అక్కడకు చేరాడు. ఎన్నడూ ఆ పరిసర ప్రాంతానికిరాని తమ తండ్రి ఆనాడు అలా తమ ఆటదగ్గరకు రాగానే కొడుకులిద్దరూ ఆశ్చర్యపోయారు. పెద్దకొడుకు రామం అడిగాడు. "ఏమండీ! మా అవసరం ఏమైనా వుందా?"

"అబ్బే ఏం లేదోయి. అనుకోండి.

పోయారు. సీతారామయ్య మెల్లిగా గోడలనున్న ఫోటోలువంక చూచాడు. అన్నింటికంటె శంకర్రావు చిన్ననాటి ఫోటో సీతారామయ్యను బాగా ఆకర్షించింది. దాన్ని పైకి తీసి తదేకదీక్షతో చూడడం మొదలు పెట్టాడు. శంకర్రావు తనయందు అంత విముఖత చూపించడానికి కారణం ఏమిటో? చెల్లెలు చనిపోతూ 'అన్నయ్యా ఇదుగో-నీవంటి మేనమామ చేతుల్లో పెరగబోతున్నవాడు ఎంతైనా అదృష్టవంతుడు. పొత్తిళ్లలోని పసికందును తన చేతుల్లో పెట్టింది. తనూ ఏ ఒక్క రోజూ శంకరాన్ని కళ్లెర్ర జేయకుండా పెంచాడు. తన ప్రథమ కుమారుడనుకున్నాడు. నిజంగా అన్ని హక్కులూ ఇచ్చాడు. అయినా తనేదో ద్రోహం చేసినట్టు శంకరం ఇంతకాలమూ వుండి తుదకు అవసాన కాలంలో తనకు దూరంగా వెళ్లిపోయాడు. శంకర్రావుపట్ల తనేదయినా తెలియని ద్రోహం చేశాడేమో? ఒక్క పర్యాయం శంకర్రావుకూ తనకూ మధ్య జరిగిన జీవిత

కుండా గుట్టుపైకి పొక్కకుండా పెట్టుకు వచ్చాడు.

నిజంగా సరస్వతే వుంటే శంకర్రావు ప్రవర్తన ఇంతవరకూ విషమించకుండా వుండేది. ఆమె కూడా అచ్చం తన చెల్లెలులాగే చనిపోతూ 'నాన్నా! ఇదుగో ఇద్దరూను. నువ్వుంటుండగా నా కేవిధమైనా చింతా లేదు' చిరునవ్వుతో కొడుకులిద్దర్నీ తన చేతుల్లో పెట్టింది. ఆ ఇద్దర్నీ హృదయానికి హత్తుకున్నాడు.

ఆదిలక్ష్మి సరస్వతులు సీతారామయ్య అన్నగారి సంతానం. సరస్వతి పుట్టడం అన్నగారు గతించడం ఒక్క పర్యాయం జరిగేయి అప్పటికి ఆదిలక్ష్మికి పదోఏడు శంకరానికి నాల్గోఏడు.

తల్లీ తండ్రిలేని శంకర్రావుతోపాటు తండ్రిలేని సరస్వతీ ఆదిలక్ష్మల బాధ్యత సీతారామయ్య తనకుతాను నెత్తిమీద వేసుకున్నాడు. అయినా వదినగారు తోబుట్టువులమాట వినా ఆస్థిపంచుకుని వెళ్లిపోయింది. ఆదిలక్ష్మిని తమ్ముడుకు ఇచ్చి

# ఆ పలుకు

పట్టినే వచ్చాను." లేని ప్రశాంత తను ముఖంలో కనబరుస్తూ మెల్లిగా తన గదిలోకి వెళ్లిపోయాడు. వెంటనే మనుమలూ మనుమరాండ్రూ, 'తాతయ్య-తాతయ్య' అంటూ అతని చుట్టూ మూగారు పండుగ డబ్బులివ్వమన్నారు. ఆ మాట వాళ్లు అనడంతోనే అతని నరాల్లోని రక్తచలనం ఒక్కపర్యాయం ఆగినట్లయింది. అప్రయత్నంగా అతని నయన ద్వయంలో నీరూరింది. అప్పట్లో ఆకుర్రాళ్ళంతా ముప్పై ఏళ్ల క్రిందటి శంకర్రావు ఆదిలక్ష్మిల్లా కనిపించారు. చుట్టూ మూగిన కుర్రాళ్ళందర్నీ ఒక్కొక్కర్నే హృదయానికి గట్టిగా హత్తుకున్నాడు; తాత చేస్తున్న ఈ పనికి ఆ పశిహృదయాలకు అప్పట్లో ఆశ్చర్యం కలిగి ఆ సెకండుకాలం విస్తుపోయినా కొత్తబట్టల సరదాలో అప్పటి కప్పుడే ఆ చంచల హృదయాలు ఆ విషయాన్ని ఇట్టే మరువగల్గేరు.

బంగారం కాసుల్లా మెరుస్తున్న కొత్త కాసులు తలాఒక్క రూపాయివి సీతారామయ్య అందరికీ పంచాడు ఎగిరి గంతులు వేసుకుంటూ కుర్రాళ్ళంతా వెళ్లి

ఘట్టాల్ని సింహావలోకనం చేసుకున్నాడు. కోణాలు వెదికినా అతనికి ఏవిధమైన తప్పు కన్పించలేదు. పోనీ ఆదిలక్ష్మి అంటే చిన్నప్పటినుంచీ శంకర్రావుతో సమానంగా పెంచినా తల్లి సహవాసంవల్ల తనమీద ఈర్ష్యగా వుంది. నిజంగా తన వదినగారికి కూడా తనమీద అంత ద్వేషం కలగడానికి కారణం ఏమిటో?'

అన్నగారు చనిపోగానే వదినగారియందు పూర్వకంటె ఎంతో ప్రేమాభిమానాలు కనబర్చేవాడు. ఇంటి పెత్తనం అంతా ఆమెమీదే వదిలేశాడు. వీలైనంత వరకు వదినగారి అడుగుజాడల్లో నడవడానికి నిశ్చయించుకున్నాడు. అయినా ఆమె ఆస్తిభాగం పంచుకుని వెళ్లిపోయింది. నిజంగా తను అప్పట్లో ఏవిధమైన అడ్డు చేసినా వదినగారికి ఉన్నన్నాళ్లూ తినడానికేగాని ఆస్థి పంచుకునిపోయే హక్కు లేకపోయుండేది. తను చచ్చిన అన్నగారి పట్లగల గౌరవాభిమానంవల్ల కిక్కురుమనకుండా వదినగారి ఇష్టప్రకారం ఆస్థిని పంచి ఇచ్చాడు. ఈ విషయంలో తన అర్థాంగి అలిగి వస్తులుపడినా లెక్కచేయ

పెండ్లిచేసింది.

'వివాహమైన నాల్గు సంవత్సరాల్లోనూ రెండేళ్లు, భార్యతో కాపురం చేసి, అక్కగారే అత్తగారవ్వడంవల్ల అడ్డుకునే వాళ్ళు లేక ఆమె ఆస్తిని ఇష్టంవచ్చినట్లు ఖర్చుపెట్టి పుట్టెడు సుఖరోగాల్తోపుచ్చి మరీ చచ్చాడు ఆదిలక్ష్మి భర్త.

వదినగారు తన నో కందిరీగలాగ చూస్తున్నా ఆదిలక్ష్మి భర్త చచ్చిన రోజున ఎంతో బాధతో సీతారామయ్య కృంగిపోయాడు. 'ఏమిటీ చాదస్తం! స్వంతకూతురు మొగుడు పోయినట్లు ఎందుకా బాధ?' భార్య అన్న మాటల్ని కూడా, లెక్కచేయకుండా వదిన

[35-వ పేజీ చూడండి]

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

# ఏచిలక్కి ఆపలుకు

(7-వ పేజీ తరువాయి)

గారి ఇంట్లో వాలాడు. ఖర్చులన్నీ తనే భరాయించి ఖర్మలన్నీ ఎంతో ఘనంగా చేయించాడు. ఇన్ని చేసినా వదినగారు ఏమున్నా నే - కడుపులు నింపేయిరా బాబూ - ఇక సుఖంగా నిద్రపోతాంరా నాయినా' - శోకాలు పెడుతూ సూటిగా సీతారామయ్యను నిందిస్తూ మాటలువిసిరేది.

ఆ! అంటున్న మాటలు తననే అని గ్రహించుకున్నా సీతారామయ్య కిక్కురుమనకుండా వూరుకునేవాడు. ఆది లక్ష్మిని చూచి ఆడదానిలా ఆ వురుమని ఏడ్చేవాడు. తనతో ఇంటికి రమ్మనివదిన గార్ని ఎంతో ప్రాధేయపడి అడిగాడు. ఆమె తిరస్కరించింది. తుదకు సరస్వతిని తీసుకుపోతానన్నాడు. ఏమనుకుందో ఏమో ఆ మాటకు మౌనంగా వూరుకుంది.

శంకర్రావు సరస్వతులు చిన్నప్పుడు మొగుడుపెళ్లాల ఆట ఆడుకుంటుంటే చాటుగా చూచి ఎంతో ఆనందించేవాడు సీతారామయ్య. ఆటలో మునిగిన ఇద్దరి ఎదుటా పడేవాడు. వాళ్లు సిగ్గుతో బుర్రలు వంచుకుని నిలబడితే దగ్గరకు తీసుకుని ఓప్రక్క సంతోషిస్తూ ఓ ప్రక్క చనిపోయిన తోబుట్టువుల్ని స్మరించుకుంటూ కళ్లంట నీళ్లు కార్చేవాడు.

శంకర్రావును 'బి. ఏ' వరకూ చదివించాడు. చిన్నప్పుడే తమ బాంధవ్యాన్ని స్థిరపర్చుకున్న సరస్వతీ శంకర్రావులవివాహం చేశాడు.

వివాహమయిన మొదటినెలలో 'ఉద్యోగం చేస్తాను మావా' అని శంకరం అంటే మతిగాని పోయిందా ఏమిట్రా! అంత ఉద్యోగంచేసి ఎవర్ని పోషించాలి? ఇదంతా ఎవరిది? మీరిద్దరూ చిలకాగోరువంకల్లా మానట్టింట హాయిగా వుండాలని మేమనుకుంటుంటే నీకీ దుర్బుద్ధి ఎలా పుట్టిందిరా? జాగ్రత్త! ఇటువంటి పిచ్చి వేషాలు మానేయి. సీతారామయ్య మేనల్లుడిని కొట్టినంత హంగామా చేశాడు. అప్పట్లో శంకరం అనుకున్నాడు, నిజంగా మావదేవతా స్వరూపుడు.

కాలచక్రం గిర్రున తిరిగింది అప్పుడే పదిహేను పంచాంగాలు మారాయి. ఈపదిహేనేళ్ల కాలంలోనూ సీతారామయ్య కుటుంబంలో ఎన్నో మార్పులు జరిగాయి. పెండ్లయిన రెండో సంవత్సరంలో పుట్టిన కొడుకు తప్ప మిగతా నాల్గు కాన్పులకూ పుట్టిన పిల్లలు పురిటిలోనే చస్తూ అయిదో కాన్పుకు పురిటిలో పిల్లను విడచి సరస్వతి తనువుచాలించుకుంది.

సరస్వతికంటె మూడేళ్లు ముందుగా సీతారామయ్య వదినగారు చనిపోయింది. తల్లిచనిపోయినా ఆమె గుణాల వాతావరణంలో పెరిగిన ఆది లక్ష్మి పినతండ్రి ఎంత బ్రతిమిలాడినా 'నీకూ - నాకూ సంబంధం లేదని' ఆ స్తంతా పోగా మిగిలిన రెండు ఇళ్ళను అద్దెకిచ్చి తనో ఇంట్లో వుంటూ ఒకర్తే కాలక్షేపం చేసుకుంటుంది.

ఇంతలో సరస్వతి చనిపోవడంవల్ల మనస్సులో ఇష్టంలేకపోయినా పినతండ్రి ఇంట్లో ఆదిలక్ష్మికి కాలుపెట్టక తప్పింది కాదు. అడుగుపెడ్తూనే కలహాలకు త్రోవ తీసింది. ఎన్ని వివాదాలు వచ్చినా సీతారామయ్య ఏమాత్రమూ చలించకుండా మొదటినుంచీ అన్నగారి కుటుంబ మనస్తత్వాన్ని అవగాహన చేసుకున్న వాడవ్వడంవల్ల ఆదిలక్ష్మి గిల్లి కయ్యానికి కాలుదువ్వినా లెక్క చేయకుండా అటు తనవారినందర్నీ లోలోపల సమాధానపరుస్తూ, పూర్తిగా ఆదిలక్ష్మిదేతప్పయినా బహిరంగంగా ఆమెనే సమర్థిస్తూ, ఇప్పుమీద నీళ్లు జల్లినట్టు ఆతగువులన్నీ నిల్చే పరిష్కారం చేసేవాడు.

పినతండ్రిని ఎలాగైనా వీధిని పెట్టి ఆభాసు చెయ్యాలని మొదటినుండీ పట్టుదలతోనున్న ఆదిలక్ష్మి తననుకున్నట్టు ఏపనీ కార్యరూపం దాల్చి అమలులోకి రాపోగానే ఆమెపట్టుదల మరీ హెచ్చయింది.

ఏమైనా సరే పినతండ్రిని బాధపెట్టి తీరాలి. అనాడే తన చనిపోయిన తల్లి తండ్రుల ఆత్మలకు శాంతి లభిస్తుంది. ముఖ్యంగా తన తల్లి ఆశయాల్ని నెరవేర్చాలి. 'తన బ్రతుకు ఇలా నడివయస్సులో నీళ్లు కారిపోవడానికి కారణం తన పినతండ్రేగా? అన్నగారు చనిపోగానే తమను అనాధలను చేసి తల్లీ కూతుళ్లనుపైకి గెంటింది ఈ సీతారామయ్యేగా. తడిగుడ్డతో గొంతుకలు కోసే ఘాతకుడు. తన తల్లి బ్రతుకున్న రోజుల్లో తనతో అన్న ఈమాటలు సింహావలోకనం చేసుకుంది ఆది లక్ష్మిలోని పట్టుదలఆవేశరూపం దాల్చింది.

సరస్వతి చనిపోయినపదిహేనో రోజున మేడమీద వంటరిగా కూర్చుని గత జీవిత ఘట్టాల్లోని మధురస్మృతులను స్మరించుకుంటూన్న శంకర్రావుని ఆది లక్ష్మి పలుకరించింది.

"ఏమోయి శంకరం ఏం! అలా దిగాలుగా కూర్చున్నావు? పోయినదానికి విచారిస్తే లాభం ఏముంది? ముందుగతి ఆలోచించు. నీ పిల్లల భవిష్యత్తు ఎలా పరిణమిస్తుందో వన్న ఆలోచనలో పడు."

శంకర్రావు ఆదిలక్ష్మికేసి ఆశ్చర్యంగా చూచాడు. వదినగారి మాటల్లోని భావం సహస్రాంశమైనా అర్థం కాలేదన్నట్టు అమాయకంగా అన్నాడు. మీరేమిటంటున్నారో నాకు అర్థమవలేదు."

"అవును. ఇందులో నిన్ననవలసిన పనేమీ లేదు. వాడు నిన్నిలా తయారు చేశాడు. అయినా నేను చూస్తూ ఈ అన్యాయాన్ని సహించలేను. ఏమిటోయి పిచ్చివాడిలా అలా చూస్తావేం? ఇప్పుడు కాపోయినా సీతారామయ్య తదనంతరం అతని సంతానం నిన్నూ నీ పిల్లలనీ 'మీ మార్గం మీరు చూచుకోండంటే' నీవేం చెయ్యగలవు? నీ పిల్లల గతేం కాను? బాగా ఆలోచించుకో" ఆదిలక్ష్మి తీవ్రంగా అంది.

"అయితే మావ నన్నూ నా పిల్లలనీ అన్యాయం చేస్తాడంటావా?" శంకరం అదోమాదిరిగా అసంతృప్తి కనబరచే స్వరంతో పశ్నించాడు.

అతని ప్రశ్నాధోరణికి ఆదిలక్ష్మి కొంత జంకినా పైకి కనబర్చకుండా తన ఆశయాన్ని నెరవేర్చుకోవాలన్న ఆవేశంతో "ఇంకా ఏం కావాలోయి? ప్రత్యక్షంగా కంటికి కనిపిస్తుంటేను. ఈ ఇంట్లో నీకూ నీ పిల్లలకూ వున్న హక్కు ఏమిటి? ఏదీ మచ్చుకు చూద్దాం! ఈ వస్తువు నీదీ అని అనగలుతావేమో చూడు? పిచ్చివాడా! ఏదో తియ్యటి మాటలు అంటున్నాడు అంతే చాలునని మహాదేవుడని సీతారామయ్యను పూజిస్తున్నావు? మాట వరసకి చెప్తున్నా

32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో., వారి
కుష్టు, బొల్లి, సుఖ రోగాది
చికిత్సలకు నేడే సంప్రతించండి.
నకలు మందులు చూసి మోస పోకుడు
అన్నిభాషలలో కేట్లాగు ఉచితము.
హెడ్ ఆఫీస్: రెడ్డి అండ్ కో.,
గోపాలపురం.
(తూర్పుగోదావరి)
బ్రాంచిలు:- నెల్లూరు, బెజవాడ, రాజమండ్రి
సికింద్రాబాద్, విశాఖపట్నం, బరహంపురం
మొదలగు పట్టణములలో.

విను. అవతల వీధిలో వున్న పెద్దమేడ మీ అమ్మకు తాతగారు వ్రాసియిచ్చేరు. ఈ సంగతి ఇంతవరకూ నీకు తెల్సా? నీకే కాదు కుటుంబంలో ఒక్క సీతారామయ్య భార్యాభర్తలకుతప్ప మరెవ్వరికీ తెలియదు. మీ అమ్మ అవసాన కాలంలో మాటల సందర్భంలో ఈ రహస్యం పైకి తేలింది. అయినా అప్పట్లో ఈ విషయమై అంతగా ఎవరూ పట్టించుకోలేదు. కాలం జరిగిపోయింది. ఈవిషయం తెల్సున్న మా నాన్నా అమ్మలుకూడా గతించేరు. ఇక తెల్సున్న వాళ్లు సీతారామయ్య అతని భార్యాను. అడిగేవాళ్లు లేరుకదా అని వాళ్ళూ మాట్లాడకుండా వూరుకున్నారు. నిజంగా నీమీద ఏమాత్రం ప్రేమాభిమానాలున్నా ఈ విషయం నీతో సీతారామయ్య ఏనాడో చెప్పివుండాల్సింది. దాని అంతరార్థం నీవే గ్రహించుకో. ఈ విషయం మా అమ్మ చనిపోతూ నాతో మరీ మరీ చెప్పింది. ఎన్నో పర్యాయాలు నీతో చెప్పుదామనుకున్నా అవకాశం చిక్కలేదు. ఇప్పుడా అవకాశం లభించింది. నీతో చెప్పాను. తర్వాత నీ ఇష్టం. సీతారామయ్య ఇన్నాళ్ళూ నీమీద ప్రేమచేతనే ఓ చిల్లుకానీ గడింపులేని నిన్ను పోషించేడనుకుంటున్నావు. అది పొరపాటు. నీ విషయంలో కాని నీ కుటుంబవిషయంలో కాని అతను తన స్వంతంలోది ఓ గవ్వకూడా ఖర్చు చెయ్యలేదు. ఆ మేడ మీద వచ్చే మూడు వందలరూపాయల అద్దీ ఇన్ని సంవత్సరాల బట్టీ లెక్క చూచుకుంటే ఖర్చులుపోను ఇంకా ఎంతో డబ్బు నీకే రావలసి వుంటుంది ఏం అలా చూస్తున్నావు? అబద్ధమనా? నిజం తెల్సుకోవాలంటే సీతారామయ్యనే అడుగు. బాగా ఆలోచించుకో. పనుంది వస్తాను" మెల్లిగా మెట్లు దిగి ఆదిలక్ష్మి వెళ్లిపోయింది.

శంకర్రావు నిశ్చేష్టితుడయ్యాడు. అతనిలో ఏదో తెలియని ఆందోళన ప్రారంభమయ్యింది. తన వదినగారు అన్నట్టూ ఆ ఇల్లు తన తల్లిపేర వుండడంవల్లే సీతారామయ్య తనను పోషిస్తున్నాడు ఆమె అన్న ప్రతీ మాటా అక్షరాలా నిజం అనిపించింది. ఈ విషయం ఒక్కనాడుకూడా సీతారామయ్య తనతో చెప్పలేదు. అబ్బ! మామ ఎంత లోతుగుండెవాడు. అతను వున్నంతకాలం ఎలాగో ఓలాగు కాలం వెళ్లిపోతుంది. అతని తదనంతరం తన బ్రతుకేం కావాలి? ముఖ్యంగా తన పిల్లలు ఏమయిపోతారో? ఏమైనాసరే దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవడం మంచిది! శంకర్రావు హృదయంలో తర్జన భర్జనలయ్యాయి. తుదకు వదినగారు చెప్పినట్లు మావను అడగాలనుకున్నాడు. వదినగారు నిజంగా తనకు మార్గదర్శకురాలయ్యింది. లేకపోతే తను ముందుకు ఏమయ్యేవాడో?

సాయంత్రం ఎక్కడికో బయలుదేరుతున్న సీతారామయ్యతో మేడ మెట్లు దిగుతూ మెల్లిగా అన్నాడు "మావా! ఒక్క మాట." ఆ రెండు ముక్కలూ అనడానికి శంకర్రావు గొంతుకు ఎందుకో తడబడింది.

చెప్పులు వేసుకుంటున్న సీతారామయ్య ఎంతో ప్రశాంతంగా "ఏంరా! ఏమైనా పనుందా? ఏం కావాలి?" చిన్నప్పటి నుంచి శంకర్రావుకు ఏదైనా అవసరంవుండి సీతారామయ్యను పలుకరించినప్పుడు సీతారామయ్య ఏధోరణిలో అయితే 'ఏం కావాలని' అడిగేవాడో అదే ధోరణిలో ఇప్పుడూ అడిగేడు.

"అబ్బే ఏం లేదు మావా? ఓ ముఖ్య విషయం నీతో మాట్లాడాలి?" శంకర్రావు లోలోపల ఎంత ధైర్యంగా వున్నా సీతారామయ్య ముఖం చూడగానే ఏదో లేని భయం అతన్ని ఆవేశించి నోట్లోనుంచి ప్రతీ మాటా నీళ్లు కారుస్తున్నట్టయింది. అప్పట్లో తను ముఖాముఖీగా వదినగారు చెప్పినట్లు మావను అడగగలనా అని అధైర్యంలో పడ్డాడు. అయినా రోటిలో తలదూర్చి రోకటిపోటుకు వెరవడం దేనికని ఏమైనాసరే ఈ అవకాశం జారబెట్టుకుంటే తన పిల్లలు ఏమయిపోతారో అన్న భయంకొద్దీ మావను ఈ విషయమై అడిగి తీరాలన్న నిర్ధారణకు వచ్చాడు.

మేనల్లుడు అలా నీరుకారుస్తూ మాట్లాడుతుంటే సీతారామయ్య ఎంతైనా జాలి పొందేడు. తనలో అనుకున్నాడు. 'పాపం! మొదటినుంచీ వాడి అదృష్టం ఒకలాగే వుంది. పురిటిలోనే కన్నవాళ్లు కనబడకుండా పోయారు. పోనీ ఏదో పెద్దవాడయ్యాడు సుఖంగా కాలం జరిగిపోతుందంటే మళ్ళీ ఇప్పుడీ ఖర్మ. సరస్వతి పోవడం మూలాన్న వాడు పూర్తిగా బెంగపెట్టుకున్నాడు. "అప్రయత్నంగా అతని కళ్ళల్లో నీరు గిర్రున తిరిగింది. కాని శంకర్రావు చూస్తుండగా తను ఏమాత్రం కంట తడిపెట్టినా వుండుమీద పుల్లగుచ్చినట్టు ఎంత క్షోభపడ్తాడో అని ఆ పూరివ నీటిని అలానే ఇముడ్చుకుని ఎంతో గాంభీర్యంగా"అయితే నాతో రారా. త్రోవలో మాట్లాడుకుందాం లేకపోతే పార్కుకి పోదాం అలానైనా కొస్త మేనల్లుడు శాంత పడతాడని సీతారామయ్య శంకర్రావుని తనతో రమ్మన్నాడు.

పార్కు చేరేవరకూ శంకర్రావు ఏమీ మాట్లాడలేదు. మధ్యమధ్య సీతారామయ్య మాత్రం శంకర్రావు కుమారుల చిలిపి చేష్టల్ని పొగుడుతూ తన మనుమలు ఎంతైనా గొప్ప అదృష్టజాతకులని ఇంకా ఏమిటేమిటో చెప్పుతూ మేనల్లుడు ఆహ్లాదకరంగా ఉండేటట్టు చెయ్యాలని ప్రయత్నించాడు.

ఇద్దరూ పార్కులో ఓమూల జనసంపర్కంలేని జాగాలో కూర్చున్నారు. 'సీతారామయ్య చుట్టముట్టిస్తూ "ఏంరా! ఏదో మాట్లాడాలన్నావు?"

ఈ ప్రశ్నతో శంకర్రావు గుండెల్లో పిడుగుపడ్డట్టయింది. ఇంతవరకూ తన కుమారులను ఎంతగానో ప్రశంసించిన సీతారామయ్య మాటలు ఇంకా తన కర్ణకుహరాల్లో గింగిరులు పెడుతూనే వున్నాయి. పొత్తిళ్లలోని తనని పెంచి ఇంతవరకూ పెద్దవాడినిచేసిన మావతో తాను ఏమని అడగగలడు? ఇంకా ఎన్నో అనుభూతులు శంకర్రావు హృదయాన్ని పూర్తిగా గిజగిజలాడించాయి. ఓప్రక్క ఆదిలక్ష్మి చేసిన హెచ్చరిక ఓ ప్రవక్త హితబోధలా రెచ్చగొడుతుంది. ఆఖరుకి నిశ్చయానికి వచ్చాడు. ఎలానైనాసరే ఈ విషయమై ఏదో తెగతెంపులు చేసకోవాలి. మెల్లిగా అన్నాడు. "అబ్బే ఏం లేదు మామా! ఓ చిన్న విషయం. అవతల వీధిలోవున్న పెద్దమేడ మా అమ్మదని విన్నాను. నిజమేనా?"

చుట్ట కాలుస్తున్న సీతారామయ్య శంకర్రావు నోటంటవచ్చిన మాటలతో గతుక్కుమన్నాడు. చుట్ట పొగనుగట్టిగా లోపటికి లాగాడు. పొగను జోరుగా వదుల్తూ చుట్టనుసిని చేతితో దులుపుతూ శంకరాన్ని అదో మాదిరిగా మాస్తూ "ఇప్పుడు దాని అవసరం ఏమొచ్చిందిరా? ఊ! నిజమే అది మీ అమ్మదే కాని ఆమె తదనంతరం ఆ హక్కులు నావి. నీకుగాని, నీ సంతతికి గాని ఆ ఆంటిమీద ఏమాత్రమూ అధికారంలేదు. మా నాన్న వీలులో ఆమె బ్రతికున్నంతకాలం అనుభవించడానికే వ్రాశారు" శంకరం తనను ఆ ప్రశ్న ఎందుకు వేశాడో పూర్తిగా అవగాహన చేసుకునే భోగట్టా అంతా తిరిగి శంకరం మరో ప్రశ్న వేయకుండా సీతారామయ్య చెప్పేడు. అతను వెంటనే అనుకున్నాడు కూడాను ఈవిషయంలో ఆదిలక్ష్మి ముఖ్యపాత్ర ధరించిందని.

సీతారామయ్య ఇచ్చిన జవాబులో శంకరం మరేమీ మాట్లాడలేదు. మాట్లాడ్డానికి అవకాశంకూడా ఎక్కడా కని

పించలేదు. మెల్లిగా లేచాడు. "ఇంటికి పోతాను మావా ?"

వెళ్తానన్న శంకరాన్ని సీతారామయ్య మరేమీ అనకుండా మౌనంగా వూరుకున్నాడు. శంకరం మెల్లిగా ఇంటిముఖం పెట్టేడు.

మేడ మెట్లెక్కుతున్న శంకర్రావు వెనకాలే ఆదిలక్ష్మి బయలుదేరింది. మెల్లిగా అడిగింది. "ఏమోయి. అడిగావా ?"

"ఆ! అడిగాను. నాకేమీ పాక్కలేదన్నాడు" నిరుత్సాహంగా సీతారామయ్య తనతో అన్న యావత్తు విషయమూ శంకర్రావు ఆదిలక్ష్మితో చెప్పాడు.

ఆదిలక్ష్మి కళ్లు పెద్దవి చేస్తూ చూశావా నేను అన్నంత పనీ అయింది ముందే చెప్పేను. వాళ్ళంతా మేకవన్నె పులులు. ఇప్పటికైనా బోధపడిందా? ఇదుగో! నే చెప్పినట్టూ విను. నీ పిల్లలతో మా ఇంటికి వచ్చేయి. ఆ తర్వాత సంగతి ఆలోచిద్దాం. ఆ ఇల్లు నీకు ఎలా రాదో చూస్తాను. ఈ దెబ్బతో సీతారామయ్య ఎలాంటివాడో లోకానికి తెలిసిపోతుంది. అందరూ మహా మంచివాడని ఎంతో పొగడి కొండమీద కూర్చోబెడతున్నారు. మాట్లాడితే, నిన్నూ నీ సంతానాన్నీ ఉపమానంగా తీసుకుని, మిమ్మల్ని పెంచి వేస్తున్నాడని ఎంతో ఆదర్శప్రాయుడని చెప్పుకుంటున్నారు. కదులు. ఆలశ్యం చేస్తే లాభంలేదురా. ఇప్పుడే పోదాం. మీ పెద్దబ్బాయి రాడని అనుమానం పడుతున్నావేమో ? వాడు నేనెలా చెప్తే అలా వింటాడు. నన్ను విడచి ఒక్క క్షణం కూడా వుండలేడు. నా చెల్లెలి పిల్లలు నాక్కావాలి కాని మరింకెవరికైనా ఎంత ఆప్తులైనా ఎందుకవుతారు ? నేను ఇంట్లో కాలుపెట్టిన దగ్గరనుంచీ వాడు నన్ను అమ్మా అని పిలుస్తూ ఒక్క నిముషంకూడా విడువలేదు వాడిని నానుంచి వేరు చేద్దామనీ ఈ ఇంట్లో చాలామంది ప్రయత్నించి విఫలులయ్యారు. మీ మావ పెళ్ళాం ఓపర్యాయం నామీదకు దెబ్బలాటకూడా వచ్చింది. కుర్రవాడికి డబ్బు లిచ్చి పాడు చేస్తున్నావని. ఆడుకునే కుర్రాడు. ఇంకా పట్టుమని పన్నెండేళ్లయినా నిండలేదు. తోటికుర్రాళ్లంతా అవసరమైన వస్తువులు కొనుక్కుంటుంటే వాడు చూస్తూ నోట్లో వేళ్లు కుక్కుకొని కూర్చోవలసిందే. మొన్న ఎదురింటివారి కుర్రాళ్ళు పీసు మిఠాయి కొనుక్కు తింటుంటే వాడు అమాయకంగా గోడకు జార్లపడి వాళ్లను చూస్తుంటే నా హృదయం తరుక్కుపోయింది. నేనూ చూస్తూ వాళ్ళలా ఎలా వూరుకోగలను ? అందులోను తల్లిలేని కుర్రాడు. నా చెల్లెలు కొడుకు. అప్పుడప్పుడు అణా అర్ధణా ఇస్తే తప్పా, నీవింకా ఏమిటో అనుకుంటున్నావు? లే! వేగం త్వరపడు. సీతారామయ్యవస్తే నీ మనస్సు మారిపోతుంది. బండి పిలిపిస్తాను" శంకర్రావు జబాబుకైనా ఎదురు చూడకుండా ఆదిలక్ష్మి చరచరా క్రిందకు దిగి వెళ్ళిపోయింది.

చీకటిపడినతర్వాత ఇంటికి వచ్చిన సీతారామయ్యకు ఇల్లంతా ఎందుకో ఖాళీగా కన్పించింది. తర్వాత భార్య కొడుకులు జరిగినసంగతి అంటే శంకర్రావు తనసంతానాన్ని తీసుకుని ఆదిలక్ష్మితో వెళ్లిపోవడం గురించి జరిగింది జరిగినట్లు చెప్పారు. సీతారామయ్య నిల్చున్నపాటున అగాధంలోకి కూరుకుపోతున్నట్లయింది. మాటలు రాని పశివాడు ఎక్కడో తప్పడిపోయినట్టనిపించింది. దీని కంతకూ కారణం ఆదిలక్ష్మి. ఆమె తనమీద అంతద్వేషం పూనడానికి కారణం ఏమిటో ? అన్ని విధాలా వాళ్లందర్నీ బాగుచేద్దామని మొదటినుంచీ తనవుద్దేశ్యమైనా వాళ్లందరూ తనంటే ఓ కడజాతివానిలా చూస్తూ తను దగ్గరవుతున్న కొలదీ వాళ్లు దూర దూరంగా పోతున్నారు. ఎడతెరిపిలేని ఆలోచనలతో నిస్పృహగా భార్యను అడిగాడు "వాడువెళ్ళిపోతుంటే చూస్తూ వూరుకున్నావా ?"

"ఇంకా నయం చూస్తూ వూరుకున్నామా. ఆఖరుకి చంటివాడినైనా ఉంచేయమన్నా అబ్బే! పసేమిరావల్లకాదని శంకర్రావుకంటె ముందు ఆదిలక్ష్మిగట్టిగా కేకలువేసుకుంటూ 'మీరు ఇంతవరకూ చేసిందే చాలు. ఇంతకుమించి ఇంకేం చెయ్యగలరు? ఆ అమాయకుడిని చూచి ఇంతవరకూ ఇష్టంవచ్చినట్టూ ఓ నాటకం ఆడేరు" ఇంకా ఏమిటేమిటో నోటికి వచ్చినట్లూ కూసి చంటివాడ్ని తీసుకువెళ్లిపోయింది. ఆవెనకాలే శంకర్రావుకిక్కురుమనకుండా మేం ఎన్ని విధాలా బతిమిలాడుతున్నా తుదకు మీరు వచ్చేవరకూ వుండమన్నా లెక్కచేయకుండా బండి ఎక్కేడు.

భార్యచెప్పినమాటలను వింటూ నీర్సంగా సోఫాలో సీతారామయ్య కూలబడ్డాడు. తనశరీరావయవములలో ఏదో కొరత ఏర్పడినట్టనిపించింది. తనలో అనుకున్నాడు. 'పోనీ ఇదీ మంచికేవచ్చింది. ఆదిలక్ష్మికి మిగిలిన ఆ ఒక్క ఇల్లూ ఆఖరుకి వాడికైనా దక్కుతుంది. ఒక్క పర్యాయం తనతో సమానవాటాగా పంచుకున్న అన్నగారి ఆస్థి హారించిపోయిన సంగతులన్నీ జ్ఞాపకం తెచ్చుకుని కన్నీళ్లు కార్చేడు.

ఇంకా ఏమిటేమిటో ఆలోచించుకుంటూ ప్రపంచాన్ని మరచివున్న సీతారామయ్య "ఏమండీ భోజనానికి లేవరూ ?" అన్న భార్య మాటలతో బాహ్యలోకంలో పడ్డాడు. పైమీద తువాలు చేతితో పట్టుకుని తనగదిలోకి వెళ్లిపోయాడు.

శంకర్రావు ఆదిలక్ష్మి ఇంటికివచ్చిన దగ్గరనుంచీ ఎక్కడో కీకారణ్యంలో వున్నట్టనిపించింది. ఎన్నో పర్యాయాలు అనుకున్నాడు తిరిగి వెళ్లిపోదామని. సీతారామయ్య కాళ్లమీద పడి క్షమించమని ఏడుద్దామనుకున్నాడు, "పాపం! అత్తయ్య! తల్లి అంటే ఏమిటో తెలియని తనకు మాతృస్థానమలంకరించి ఆలోటు తీర్చింది. తనుబండి ఎక్కుతున్నప్పుడు 'ఏమోయి శంకరం మీ మావయ్య వచ్చేవరకైనా వుండు' ఎంతో ప్రాధేయపూర్వకంగా అడిగింది. అప్పట్లో ఏడుస్తూన్న ఆమె ముఖంలోని దైన్యం ఇంకా తన కళ్లల్లో ఆడి కలవరపెడుతూనే వుంది. తన హృదయం అప్పట్లో అంత కరుడు కట్టుకపోవడానికి కారణం ఏమిటో ? నిజంగా ఆదిలక్ష్మి తన పట్ల ఓరాక్షసిలా దాపురించింది. ఇప్పటికే విషాదంలో పొర్లాడుతున్న తన జీవితాన్ని విషాదాంతం చెయ్యాలని చూస్తుంది. తిరిగి ఇంటికి వెళ్లిపోతే మావ ఆదరిస్తాడా ? ఏముఖం పెట్టుకుని వెళ్ళగలను ? ఏమో! ఒకవేళ మావతనను పిలవడానికి వస్తాడేమో ? ఆదిలక్ష్మి అన్నట్టు మావయ్య మమకారం ప్రత్యక్షంగా తేలిపోతుంది. నిజంగా మావకు నాయందు ప్రేమాభిమానాలుంటే తప్పకుండా వస్తాడు" ఆలోచించుకుంటూ సీతారామయ్య తనగురించి వస్తాడేమోనని వంటరిగా వరండాలో వెర్రివాడిలా కూర్చుని త్రోవంట పోయేదారిని పరీక్షిస్తూ గంటల తరబడి కూర్చునేవాడు.

శంకరం కొడుకు అప్పుడప్పుడూ తాతా అమ్మమ్మలదగ్గరకు పోతానని మారాంచేస్తే ఆదిలక్ష్మి ఏదో మాటలలో పెట్టి వాళ్లు చాలా దురాత్ములని, తమందర్నీ ఎంతైనా అన్యాయం చేశారాని, ఇంకా వున్నవీ లేనివీ ఎన్నో ఆపశిహృదయానికి హత్తుకునేటట్టు చెప్పి అప్పటికి సమాధానపరచి చేతినిండా డబ్బులుపెట్టి పైకి పంపించేది.

డబ్బులు చేతిలో పడగానే నిజంగా తాతా అమ్మమ్మలకంటే పెద్ద తల్లే ఎంతో మంచిదని, పెదతల్లి చెప్పినట్టూవాళ్లు మంచివారు కారనే అపోహలో పడి చేతిలో డబ్బులుండడంవల్ల ఆనందంతో పైకి వెళ్లిపోయేవాడు.

ఆదిలక్ష్మికూడా, చిన్నప్పటినుంచీ సీతారామయ్య భార్యాభర్తలచేతుల్లో

పెరిగి వారి ప్రేమాభిమానాలు పొత్తుకు పోయిన ఆవశిహృదయంలో వీలైనంత ఉట్టుకు వారిపై అసహ్యత చెందేటట్టు చెయ్యడానికి గట్టిగా ప్రయత్నించేది.

శంకర్రావు తనతో ఇంత సులువుగా బయలుదేరి పిల్లలతోసహా వచ్చేస్తాడని ఆదిలక్ష్మి కలలోకూడా అనుకోలేదు. ఈ దెబ్బతో సీతారామయ్య పరువు బయట పడి వీధిని పడతాడన్న నమ్మకం కుదిరింది. అనుకున్నట్టుగా అన్ని పనులూ సక్రమంగా జరగడంవల్ల ఎక్కువ ఉత్సాహంతో సమయం దొరికినప్పుడల్లా ఇరుగు పొరుగు వాళ్ళతోనే కాకుండా అప్పుడప్పుడు పశ్చాత్తాపంపడి మావ దగ్గరకు వెళ్ళిపోదామన్న నిర్ధారణకు వచ్చినా కూడా అత్తయ్య ముఖం ఎలా చూడగలనా అని అభిమానంతో కృంగిపోయే శంకరం దగ్గర కూడా అత్తయ్య మావయ్యలకు తనయందు ఎంతో ప్రేమాభిమానాలు కలవన్న అతని లోని నమ్మకం నాశనం అయ్యేటట్టు వాళ్ళను విమర్శించేది.

వదినగారు కోర్టులో దావా వెయ్యమని తనకురోజూ హెచ్చరిక చేస్తున్నా శంకర్రావుమాత్రం మొదట్లో మావ తన దగ్గరకు వస్తాడేమోనన్న నమ్మకంతో వినీవిన్నట్టు మౌనంగా వూరుకున్నాడు. కాలం జరుగుచున్న కొద్దీ ఆ నమ్మకం నశించింది. వదినగారు అన్న మాటలు అక్షరాలా నిజం అనిపించింది. ఆఖరుకి తుది నిర్ణయానికి వచ్చాడు. మావమీద దావా వెయ్యాలని.

తన నిర్ణయాన్ని వదినగారితో చెప్పాడు. ఆదిలక్ష్మి పర్వతం ఎక్కింది. వెంటనే కోర్టు ఖర్చులకని అయిదువందల రూపాయలు శంకరం చేతిలో పెట్టింది. ఈవార్త ఇరుగుపొరుగువాళ్లతో ఎంతో ఉత్సాహంతో అప్పుడే సీతారామయ్య దావాలో ఓడిపోయి ఆ మేడ అప్పగింతలు పెట్టేసినంత ఇదిగా చెప్పుకువచ్చింది. ఆనాడు శంకరానికి అతి ఆప్యాయమైన మైసూరుపాకు వెన్నకాచిన నేతిలో జాగ్రత్తగా తయారుచేసి అతను వద్దంటున్నా బలవంతంగా తినిపించింది. కుర్రాడికి జేబునిండా డబ్బులు పోసింది.

శంకర్రావు ఆదిలక్ష్మిఇంట్లోవున్నా ఆ సంవత్సరం సంక్రాంతికి మామ్మూలుగా అందరితోపాటు శంకర్రావు ఆదిలక్ష్ములకు కూడా బట్టలు తీసి తనే స్వయంగా తీసుకు వచ్చాడు. అయినా ఆదిలక్ష్మి శంకర్రావులు సీతారామయ్య కలలోకూడా అనుకోనంతగా అతన్ని అవమానపరచి బయటికి గెంటివేశారు. సీతారామయ్య ఎంతైనా బాధపడ్డాడు. అప్పట్లో అనుకున్నాడు 'పాముకు పాలుపోసి పెంచానని': ఆదిలక్ష్మి మాట అటుంచి శంకర్రావంటే పూర్తిగా అసహ్యత ఏర్పడింది. ఏమైనాసరే తను అనుకున్నట్టుగా శంకర్రావుపట్ల ఎంత మాత్రమూ ఇకముందు ఆదరించడం అసంభవం అన్న నిర్ధారణకు వచ్చేసరికి చనిపోయిన సరస్వతి తనవైపు దీనంగాచూస్తూ లీలగా కన్పించినట్టయింది. ఆనాడు చనిపోతూ తన చెల్లెలు చుట్టూ పెద్దన్నగారు మొదలయిన కుటుంబపెద్ద లున్నప్పటికీ తనను ప్రత్యేకంగా పిలిచి పొత్తిళ్ళలోని శంకర్రావును తన చేతుల్లోపెట్టిన సంఘటన అతని స్మృతివీధిలో ఇట్టే మెరసింది. వెంటనే అతనికళ్లు చెమ్మగిల్లేయి. అప్పుడే కొంచం కరడుగట్టుతున్న అతని హృదయం ఇట్టే కరిగిపోయింది.

పండుగవెళ్లిన పదోనాడు సీతారామయ్యకు కోర్టు సమనులు వచ్చాయి. సీతారామయ్య భార్య ఎంత మంచిదయినా ఆడవాళ్ళకుండే సహజ గుణానుసారంగా భర్తతో అంది "చూశారా! వాడు ఎంత పని చేశాడో! పోనీ ఆదిలక్ష్మిఅంటే మొదటినుంచీ మనం అంటే చెదపురుగుల్లా చూస్తుంది. వాడికైనా బుద్ధి వుండొద్దూ? ఏమైనాసరే ఈ పర్యాయం మీరు ఈ విషయంలో పట్టుదలగా వుండాలి." సీతారామయ్య గుణాల్ని పూర్తిగా జీర్ణం చేసుకున్నదవ్వడంవల్ల ఒకవేళ ఆ మేడ శంకర్రావుకు వదిలివేస్తాడేమోనన్న అనుమానంతో చిన్న హెచ్చరిక చేసింది.

సీతారామయ్య చిరునవ్వుతో జవాబిచ్చాడు. "ఇందులో వాడి తప్పేముంది? ఇంకా చిన్నతనం. వా డెప్పుడైనా ఇలాంటి వ్యవహారాల్లో మెలిగాడా ఏం? లోకజ్ఞానంలేని కుర్రాడు."

అతనలా అంటుంటే ఆమె ఎంతైనా ఆశ్చర్యపోయింది. అతని ముఖంలోకి తీక్షణంగా చూచింది, ఆముఖంలోని పూర్తి ప్రశాంతత ఆమెను తిరిగి ఏమీ అననీయకుండా అడ్డుపడింది "ఏమో మీఇష్టం" మెల్లిగా అంటూ అక్కడినుంచి వెళ్లిపోయింది.

కోర్టులో శంకర్రావు కనిపిస్తాడేమోనని సీతారామయ్య కోర్టంతా కలయచూచేవాడు కాని ఒక్కనాడూ తుదకు ఆఖరి వాయిదానాడైనా కనిపించలేదు. సీతారామయ్య ఎంతైనా జాలిపొందేడు. మేనల్లుడు తన ముఖం చూడ్డానికి సిగ్గుపడుతున్నాడని.

దస్తావేజుల్లో శంకరంతల్లి బ్రతికి వున్నంతకాలం ఆ మేడమీదవచ్చే ఆదాయం అనుభవించడానికేగాని ఆమె తదనంతరం ఆమె సంతతికి ఏమాత్రమూ హక్కు లేదని వ్రాసివుండడంవల్ల దావాలో సీతారామయ్య జయంపొందేడు.

దావాలో సీతారామయ్య జయం పొందాడన్న వార్త శంకర్రావు మెల్లిగా ఆదిలక్ష్మి చెవిలో వేశాడు. ఈ మాట వినడంతోనే ఆమె తారాపథానికి లేచింది. ఆమె నోటంట అనర్గళంగా సీతారామయ్యను అతని కుటుంబాన్ని ఎన్నో శాపనార్థాలు పెడుతూ ఏమిటేమిటో దూషిస్తూ వాటికవే వడివడిగా దొర్లిపోతున్నాయి. ఇరుగుపొరుగువాళ్లు ఏమిటయిందోనన్న ఆతృతతో అరుస్తూన్న ఆదిలక్ష్మి చుట్టూ చేరారు. ఇంతలో ఎక్కడో ఆడుకోవడానికి వెళ్లిన శంకరం కొడుకు ఇంట్లో అడుగుపెడ్తూనే అరుస్తున్న పెదతల్లి చుట్టూ మూగిన జనాన్ని మూలను కుర్చీమీద బుర్ర రెండుచేతులతోనూ అదిమి పెట్టుకొని కూర్చున్న తండ్రినిచూచి ఆశ్చర్యపడుతూ అసలు సంగతేమిటో అర్థంకాక అమాయకంగా చుట్టూ మూగిన జనాన్ని తప్పించుకుంటూ పెదతల్లి దగ్గరకు చేరాడు.

అంతవరకూ అరుస్తూ నోటికి వచ్చినట్లు తిడుతూ వీరావేశంలోనున్న ఆదిలక్ష్మి కుర్రాడిని చూడ్డంతోనే గట్టిగా ఏడుస్తూ


## రత్న పురుష లేహ్యము

ధాతు నష్టమును హరించును. అత్యుష్ణము. నరముల బలహీనత, గుండెదడ, అతిమూత్రము మొ॥ మేహవ్యాధులను హరించి మిక్కిలి బలమును, కాంతిని, మనోత్సాహము నిచ్చును. అనేక యోగ్యతా పత్రములుగలవు. డబ్బా రు. 2/- పోస్టేజి 0-14-0,

ఇండియన్ మెడిసన్ హౌస్,
లక్ష్మీటాకీసు రోడ్డు - విజయవాడ - 2.

## కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ॥ గోదావరి.

## కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో॥ రాజమండ్రి

'నాయినా మీ గొంతు కోసేశాడురా' అంటూ కుర్రాడిని గట్టిగా గుండెలకు హత్తుకుని రాగాలు తీస్తూ శోకాలు పెట్టింది. సంగతి తెల్సాక చుట్టూ మూగిన జనం ఎవరికి తోచిన విధంగా వాళ్లు సానుభూతిగా ఓ రెండు మాటలని ఎవరి త్రోవను వాళ్లు వెళ్ళిపోయారు.

అందరూ వెళ్లిపోగానే ఆదిలక్ష్మి స్వర స్థాయికూడా తగ్గించింది. మెల్లిగా శంకరంతో అంది "అలా బుర్రపట్టుకుని దిగులు పడితే లాభమేముంది? ముందుకు మార్గం ఆలోచించు. ఇలా విడిచిపెట్టేస్తే మనను కున్నా తేమో. ఎంత డబ్బైనా ఖర్చవ్వనీ తుదకు నా కొంపయినా అమ్మి మువ్వై మూడు కోర్టులూ తిప్పి మరీ విడిచిపెడతాం. క్రింది కోర్టులో గెలవగానే సంబరం కాదు హైకోర్టుకూడా వుంది. అప్పీలు చేద్దాం. ధైర్యం తెంగపడకు." దిగులుగా కూర్చున్న శంకరానికి ధైర్యం చెప్పింది.

శంకరం ఏ విధమైన జవాబూ యివ్వలేదు. అదో మాదిరిగా ఆమెను చూస్తూ వూరుకున్నాడు. కుర్రాడికి అసలు సంగతి పూర్తిగా అవగాహనయ్యింది. సీతారామయ్య తన తండ్రినీ పెదతల్లినీ అన్యాయం చేశాడని గ్రహించాడు. ఆలేత హృదయానికి సీతారామయ్య అంటే ఎంతైనా అసహ్యత ఏర్పడింది. నిజంగా సీతారామయ్య ఎదురుగా వుంటే చంపిపారేయా లనిపించింది. 'ఛీ! తాత ఎంత దుర్మార్గుడు! అనవసరంగా వుసురు పెడుతున్నాడు' తనలో అనుకుంటూనే పెదతల్లి వడిలోనుంచి లేచి వీధిలోకి వచ్చాడు.

ఎదురుగా సీతారామయ్య ఏదో కాగితాల కట్ట చేత్తో పట్టుకుని వీధిలో నిలబడ్డ శంకరం కొడుకుని దూరంనుంచే చూచి చిరునవ్వుతో ముందుకు మెల్లిగా అడుగు వేసుకుంటూ వస్తున్నాడు.

వస్తున్న సీతారామయ్యను చూడ్డంతోనే కుర్రాడి నరాల్లోని రక్తం వేడెక్కింది. ఆ సాయంత్రం పార్కు మైదానంలో చెప్పిన కమ్యూనిస్టు నాయకుని ప్రబోధం— గాంధీ మహాత్మ చెప్పినట్టూ మనం శాంతం ఓర్పుతో వుంటే లాభం లేదు. మనకు శత్రువుగా కనిపించే ప్రతీ వ్యక్తినీ చీడపురుగులా చూస్తూ నాశనం చేసి పారెయ్యాలి- ఆ కుర్రాడికి జ్ఞాపకంలో పడింది. వెంటనే ఇంట్లోకి పరుగులు పెట్టాడు. మూలనున్న కర్ర తీసి ఉత్సాహంతో గుమ్మం మెట్లెక్కుతున్న సీతారామయ్య బుర్రమీద గట్టిగా బాదాడు. దెబ్బతో సీతారామయ్య "అబ్బ! ఎంత దెబ్బ కొట్టావురా! శంకరం!" గట్టిగా అరచి దెబ్బ తగిలి రక్తం కారుతూన్న జాగాను అరచేతితో గట్టిగా అదిమి అలానే మెట్లమీద కూర్చుండిపోయాడు.

గతించినదాన్ని సింహావలోకం చేసుకుంటూ లోకాన్ని మరచి కూర్చున్న శంకరం సీతారామయ్య కేకతో బాహ్యలోకంలో పడి అకస్మాత్తుగా వినిపించిన మావ అరుపుకు ఆశ్చర్యపడుతూ ఆతృతతో గబగబా పైకి వచ్చాడు.

ఎదురుగా కర్ర పట్టుకున్న కొడుకు రక్తం కారుతున్న సీతారామయ్య కనబడేసరికి జరిగిన సంగతి ఇట్టే గ్రహించాడు. గట్టిగా అరుస్తూ "ఛీ! వెధవా ఎంత పని చేశావు?" కుర్రాడి దవడమీద సత్తువకొలదీ చరచి 'మావా' అని గట్టిగా వెర్రికేక వేసి సీతారామయ్య బుర్రను వడిలోకి తీసుకున్నాడు. ఆవురుమని ఏడ్చాడు. అతని నయనద్వయంలోనుంచి నీరు కట్టలు తెగి ప్రవహించే మహానదిలా ఏకధారగా ప్రవహించి రక్తం డాగులు కట్టిన సీతారామయ్య బుర్రను కడిగివేసింది.


శంకరం వెర్రికేకతో ఆదిలక్ష్మి బయటకు వచ్చింది. ఎదురుగా కన్పించిన దృశ్యం చూసేసరికి ఆమె శరీరం పట్టుతప్పినట్టయింది. అప్రయత్నంగా ఆమె కళ్లంట నీరు జలజలా రాలింది. వెంటనే బొంగురుపోయిన గొంతుకతో "బాబాయి" అంటూ సీతారామయ్య పాదాలమీద వ్రాలింది.

సీతారామయ్య ఆదిలక్ష్మి బుర్రమీద చేతితో నిమురుతూ "లే అమ్మా! ఇంట్లోకి పోదాం" నీరు కారుతూన్న కళ్ళను ఓ చేత్తో తుడుచుకుంటూ, ఓ చేత్తో శంకరాన్ని ఆదుకుని లేచి నిలబడి మూలను విశ్చేష్టితుడై నిలబడి అమాయకంగా చూస్తున్న శంకరం కొడుకుని చూచి "ఏరా తాతా కోపం వచ్చిందా? నిజంగా నీవు మగ్గవాడి వనిపించుకున్నావురా. నీ కున్న కోపాన్ని ముఖాముఖీగా రుజు చేసుకున్నావు. మీ నాన్న నీలా కాకుండా ఆడదానిలా పెంచానన్న విశ్వాసమైనా లేకుండా నేను బ్రతికినన్నాళ్లూ బాధపడేట్టు చెయ్యాలనుకున్నాడు. పాపం! మీ నాన్న గట్టిగా కొట్టినట్టున్నాడు. ఏరా! శంకరం కుర్రాడిని అంత దెబ్బ కొట్టుకుంటావా? ఇందులో వాడి తప్పేముంది ఏ చిలక్కి ఆ పలుకన్న సామెతగా మీరు చెప్పే మాటలనుబట్టే వాడూ కొట్టాడు. నీకంటె వాడే నయం దెబ్బతో ఏ బాధా లేకుండా చేద్దామనుకున్నాడు. ఏరా తాతా, అంతేనా. ఇదుగో, మీ నాన్నమ్మ మేడకాగితాలు తీసుకో, మీ నాన్నకుమాత్రం ఇవ్వకు" చిరునవ్వుతో కుర్రాడిని ఎత్తుకుని ఇంట్లోకి త్రోవ తీశాడు.

"నిజంగా ముసలివాడు దేవతా స్వరూపుడు" తడి ఆరని కళ్ళతో శంకరం ఆదిలక్ష్మిలు తమలో గొణుక్కుంటూ మెలిగా అడుగులు వేసుకుంటూ సీతారామయ్యను అనుసరించారు. ★


## రాజా బ్రాండ్ బంగారు కవరింగ్ ఆభరణములు

కలరు 10॥ సం॥ గ్యారంటీ




రౌండు, బాడం, కాపీ చంద్రహారములు 24 యించి, పేట 1-కి రు. 11/- సాదా నల్లపూసల చైను 18 యించి 1-కి రు. 5/- ప్లవర్ నల్లపూసల చైను 18" యించి 1-కి రు. 7/8/- ఆర్డరుతో 800 డిజైనులుగల క్యాటలాగుపంపబడును ప్యాకింగు పోస్టేజి రు. 1-0-0 అదనము.

రాజాగోల్డు కవరింగ్ కంపెనీ;(రిజిష్టర్డు)
రాజాబిల్డింగ్సు, మచిలీపట్నం.



## శతమూలికాది లేహ్యము

లోహభస్మకస్తూరిధూరకముతోసహా సేవించిన సమస్తసుఖవ్యాధులు, ఎఱుపు తెలుపు మచ్చలు, ఖర్జూలు నపుంసకత్వము నివారించి వీర్యవృద్ధి, బలము, నరముల పటుత్వము కలుగజేయును స్త్రీలబుట్టుశూలలు, కుసుమరోగములు, నష్టసంతానము నివారించి మంచిసంతానము కలుగజేయును. 40 దినములకు మందు రు 18.

## శ్రీ భుజంగరావు వైద్యశాల

తాళ్ళరేవు, తూర్పు గోదావరి జిల్లా.